# సమాచారాన్ని అందించే నైపుణ్యతలు

తాము నిలబెట్టిన గమ్యాలను చేరేలా సంఘ సభ్యులను నడిపించడానికి సంఘ నాయకులవద్ద ఉన్న పనిముట్లు ఏవి? వాస్తవంగా, వారికి తమ వ్యక్తిత్వాలు, శీలము ఉన్నాయి; వారు ఏమైయుండాలో వారు అదే అయ్యుంటే, సంఘం వారిని సంతోషముతో వెంబడించాలి. దానికి మించి, వారు యింక ఏమి ఉపయోగించగలరు? వారు బలవంతం చేయగలరా? జీవితాలను ఆపగలరా? పనిలోనుండి తొలగించగలరా? వాస్తవంగా చేయలేరు. వారి మాదిరియొక్క బలంకాక, సంఘ నాయకులు ఉపయోగించగల ఒకేఒక సాధనం: సందేశాన్ని అందించగల వారి సామర్థ్యమే. సమాచారమందించగల చాతుర్యాలు మంచివైయుంటే, సంఘం ఏకంగా నిలిచి, అభివృద్ధి చెందుతుంది; సమాచారాన్ని అందించగల వారి చాతుర్యాలు సరియైనవి కాకాపోతే, సంఘం సమస్యల్లో పడిపోవచ్చు.

సమాచారాన్ని అందించడానికి సంఘ నాయకులకు ఎలాటి నైపుణ్యము కావాలి? ఈ పాఠం మూడింటిని చర్చిస్తుంది: ఆలకించుట, చర్చించుట, బహిరంగ సమాచారాన్ని అందించుట.

## ఆలకించే చాకశక్యము

*సంఘ నాయకుడు కావలసిన సమాచారమందించే నైపుణ్యాలలో అతి ప్రాముఖ్య మైనది మంచిగా వినగల సామర్థ్యము.* సమాచారం అందించడమనేది రెండు దార్లు కలిగిన వీధి అనే సంగతి కొన్ని సార్లు సంఘ నాయకులు మరచిపోతారు. ఏక పక్షంగా పలికేది మాత్రమే అన్నట్టు వారు దాన్ని చూచి: వారు మాట్లాడుతూ ఉంటారు, వారిని వెంటాడేవారు వింటూ ఉంటారు; వారు ఆజ్ఞాపిస్తారు, వారి వెంట వెళ్లేవారు లోబడతారు.

అయినా, సంఘ నాయకత్వపు స్వభావంలో యివ్వబడింది. ఏమంటే, తమ్మును వెంబడించేవారి మాటలను మంచిగా నాయకులు ఆలకించవలసిన వారైయుంటారు. కాపరి గొర్రెలపై తన శ్రద్ధను నిలిపినట్టు, లేక తండ్రి తన బిడ్డలపై దృష్టిని నిలిపినట్టు, సంఘ

నాయకులు సభ్యులయొక్క మాటలను ఆలకించ బద్ధులైయున్నారు. మంచిగా ఆలకించడానికి ఎంత ఔతుంది?

*మంచిశ్రోత మాట్లాడే వానిపై దృష్టిని కేంద్రీకరిస్తాడు.* తనతో మాటలాడే వానిపై నాయకుడు విభాగింపబడని ఏక దృష్టిని నిలుపుతాడు, నిగా పెట్టడానికిని, అంతరాయాలు తొలగించు కొనడానికి ప్రయాసపడతాడు.

*మంచి శ్రోత తాను ఆలకించుతున్నట్టు చూపుతాడు.* తమ నాయకుడు వింటున్నట్టు మాట్లాడేవాడు తెలిసికోవలసిన అవసరత ఉంటుంది – చెప్తుతుంది తాను నిజంగా వింటున్నాడా అనేది ఉంటుంది. తాను వింటున్నట్టు, వినిపించే, కన్పించే చిట్కాలను నాయకుడు యిస్తూ ఉండాలి.

*మంచిశ్రోత తాను గ్రహించునట్టు నిశ్చయం చేసికొంటాడు.* గ్రహించాలనే గురితో నాయకుడు వినాలి. దాని అర్థం ఏమంటే చెప్పేవాని మనస్సులో దూరినట్టు, వాని దృష్టిలోనుండి విషయాన్ని గ్రహించేలా వినాలి. చెప్పేవాడి మాటల్లో తప్పుపట్టడానికి, వాని మాటలను తిరిగి కొట్టడానికి మాత్రమే నాయకుడు వినకూడదు. సంభాషణ మూలంగా తన్నుతాను పెంచుకోవాలనే ఉద్దేశంతో వినకూడదు.

*మంచి శ్రోత విన్న దానిని ప్రతిఫలింపజేస్తాడు.* శ్రోత చెప్పేవాని ఆలోచనలను ప్రతిఫలింప జేస్తుంటే అతడు బాగా వింటున్నట్టు స్థిరమౌతుంది. "నేను సరిగా అర్థం చేసికొన్నట్టయితే, నీవు చెప్పేది ..."; "నీవు నిజంగా యిలా ఆలోచిస్తున్నావు ... లేక నీవు ఆ విషయం చెప్పినప్పుడు నిన్ను సరిగా అర్థం చేసికొన్నానా?" అంటూ ఉండాలి.

*మంచి శ్రోత ప్రశ్నలు వేస్తాడు.* సాధువుగాను, జాగ్రత్తగాను, నైపుణ్యంగాను నాయకుడు ప్రశ్నలు అడుగుతూ ఉండాలి, "వివరాలు తెలిసికొనడానికి." అయినప్పటికి అతడు తరచుగా అడుగుతూ ఉండాలి. అలా వివరాలకొరకు అడగడంలో, తాను ఆసక్తిని చూపుతున్నట్టు, బాగా గ్రహించుతున్నట్టు మాట్లాడేవానికి కనుపరచుతాడు.

*మంచి శ్రోతకు విన్నదంతా ఎలా సంక్షిప్తం చేయాలో తెలుసు.* వాస్తవాలు నేరుగా చేర్చడానికి, నాయకుడు మెయిన్ పాయింట్సును, వాటికి యివ్వబడిన కారణాలను చూడగలగాలి. సంభాషణకు చివర అతడు వాటిని సంక్షిప్తం చేసినా చేయకపోయినా, మెయిన్ పాయింట్సు మాత్రం తన మనస్సులో ఉండాలి.

*అతడు తీర్పును ముందుకు నెట్టుతాడు.* తనతో మాట్లాడిన వ్యక్తి చెప్పింది మంచిదో చెడ్డదో నాయకుడు వెంటనే తీర్పు చెప్పకూడదు. మాట్లాడిన వ్యక్తి చెప్పిందంతా విన్న తరువాత తాను సంగతులను గ్రహించినట్టు నిశ్చయం చేసికోవాలి (ఒక వ్యక్తి చెప్పేదానిలోని వాస్తవాలన్నీ ఉండనవసరం లేదు). కొంత మంది జనులు మొదటి సంగతినే వింటారు, తరువాత ఆ ఉద్దేశాన్ని తప్పని చెప్పే తమ మనుస్సులోని వాస్తవాలతో దూకుతారు, అలాగు చెప్పేవాడు చెప్పవలసినదంతా చెప్పకుండ అంతరాయం కలిగిస్తాడు.

*ఫీలింగ్సును వ్యక్తపరచడానికి అతడు వింటాడు.* ఇతర వ్యక్తి ఏమి చెప్తుతున్నాడో నాయకుడు దాన్ని జాగ్రత్తగా వినాలే తప్ప తన భావాన్ని వాని మాటల్లోనికి చొప్పింపకూడదు. మాట్లాడేవానికి కలిగిన ఉద్దేశాలకు తీర్పు తీర్చకుండునట్టు నాయకుడు భద్రంగా ఉండాలి. మాట్లాడేవాని ఫీలింగ్సు గ్రహించునట్టుగా సంజ్ఞలు, వ్యక్తపరచడాలు మాటల్లో ఉండే అవ్యక్తాలు

అనేవాటిని నాయకుడు అర్థం చేసికోవాలి. అంటే మరో విధంగా, అతడు ఏమి చెప్పలేక పోతున్నాడో కూడా అర్థం చేసికోవాలి. మాట్లాడే వ్యక్తి వెనుకది ముందు, ముందుది వెనుక చెప్తూతూ ఉండవచ్చు, అయితే మంచి శ్రోత ,"నేను బాధపెడుతున్నా, సహాయం చేయండి!" మాటలను అదుపులో పెట్టుకున్నా, వ్యక్తపరచే తీరులో ఎక్కువకోపం చూపబడుతుంది. అప్పుడు, అన్నట్టు దాన్ని వినగలడు. దానికి తగినట్టి ప్రతిచర్యను శ్రోత చూపాలి. కొన్ని సందర్భాల్లో, మాటలను ఎలా పట్టించు కొంటున్నాడో, వాటి వెనుక ఉన్న ఫీలింగున్ను కూడా నాయకుడు అలాగే చూడాలి.

*మంచి శ్రోత జాగరూకతతో ప్రత్యుత్తరమిస్తాడు.* ఎదుటి వ్యక్తి చెప్పినదంతా ఆలకించిన పిమ్మట, తాను ఏమి తిరిగి అనబోతున్నాడో నాయకుడు జాగ్రత్తగా ఉండాలి. తీక్షణమైన జవాబు, అపహాస్యం, ఆగ్రహంతో కూడిన అసమ్మతి, లేక ఎదుటివ్యక్తి బుద్ధిలేనివాడు లేక దుష్టుడు అన్నట్టు వచ్చే ఏ ప్రతిచర్యయైనా, సమస్త సంభాషణకు మూతవేసి, ముందు జరుగనైయున్న లావాదేవీలను అసాధ్యం చేస్తుంది. మాట్లాడిన వ్యక్తి ప్రతిపాదనలో విషయపరిజ్ఞానలేమి గోచరించినా లేక దైవ విధానానికి అవిధేయత కన్పించినా, అనంగీకారాన్ని సూచించే ప్రతిపాదనలు చేయకముందు నాయకుడు బహు జాగ్రత్తగా ఆలోచించాలి సుమా! సమస్య పరిష్కారానికి జ్ఞానం శ్రేష్ఠమైన మరొక మార్గాన్ని సూచింపవచ్చు.

సంఘ నాయకుడు శ్రద్ధగా వినడం నేర్చుకొనకపోతే ఏమి జరుగుతుంది? తమ సమస్యలతో తన యొద్దకు వచ్చే వ్యక్తుల మాటలను వినాలనే దృష్టితో, మంచిగా వినే చాతుర్యాన్ని పెంచుకొనడంలో నాయకుడు విఫలుడైయున్నట్టయితే, ఈ సమస్య అక్షరార్థంగా వెళ్లిపోతుంది. అంటే, జనులు తన యొద్దకు వారి బాధలను తన యొద్ద విన్నవించు కొనడం మానివేస్తారు! ఇతరులు తమ సమస్యలు అతనితో పంచుకొనకపోతే, వారిని నడిపించే తన సామర్థ్యానికి అంతరాయం కలుగుతుంది.

## చర్చకు సంబంధించిన చాతుర్యం

చిన్న గ్రూపు సెట్టింగ్సులో చర్చించే పరిస్థితులు ఏర్పడినప్పుడు, సంఘ నాయకుల విజయం సమాచారం అందించే నైపుణ్యం మీద ఆధారపడి ఉంది. స్థానిక సంఘ జీవనంలో – పెద్దల కూడిక, పెద్దల–పరిచారకుల కూడిక, సంఘ కార్యక్రమాల కూడిక, సంఘం యొక్క పనికి సంబంధించిన ఒకటి లేక ఎక్కువైన ప్రశ్నలను చర్చించడానికిగాను ఏర్పరచిన ప్రత్యేక కూడిక వంటివి తరచుగా వస్తూవుంటాయి – అందులో చర్చించే అనేక అవకాశాలు వస్తాయి.

### చిన్న గుంపుల్లో చర్చను నాయకులు ఎప్పుడు ఉపయోగించాలి?

సమాచారమందించే ఈ పద్ధతికి ఉపయోగాలున్నా, "తప్పు," "ఒప్పులను" నిర్వచించ డానికిగాని, లేఖనానుసారమైన సత్యాలను కనుగొనడానికిగాని చర్చలనేవి శ్రేష్ఠమైన మార్గాలుకావు. లేఖనాలు చివరి గమ్యాన్ని నిలిపియున్నప్పుడు, స్థానిక సంఘం తనకున్న సకల సాధనాలను ఎలా కదిలించి ఆ గమ్యాన్ని చేరగలదో అనేదాని మీద చర్చలు కేంద్రీకృతమౌతాయి, తనకున్న "అవకాశాలు – మార్గాలు" పనిని జరిగించడంలో ఎలా

ఉపయోగింపబడాలో అనేవి చర్చలోనికి వస్తాయి.

## చిన్నగుంపుల్లో చర్చను నాయకులు ఎందుకు ఉపయోగించాలి?

స్వాతంత్ర్యపు పరిధిలో పద్ధతులను గూర్చి ఆలోచించేటప్పుడు, చిన్నగుంపు చర్చలు విలువైనవిగా ఉంటాయి. ఒక గుంపుతో విషయాలను చర్చించడానికి పెద్దలు యిష్టపడినప్పుడు, ఆ గుంపుకు సంబంధించిన సభ్యులు ప్రాముఖ్యమైన వారైనట్టు వారికి ఎరుక చేస్తారు. తాముకూడా పాలుపొందే నాయకత్వపు విధానాన్ని వారనుసరిస్తారు, అలాటిది ఎక్కువగా సిఫారసు చేయబడుతుంది. పరిపాలనా నిర్ణయాలకంటెను స్థానిక సంఘముయొక్క ఏకాభిప్రాయంతో చర్చకు ప్రతిఫలంగా వచ్చిన నిర్ణయం స్థానిక సంఘ ఆదరణను ఎక్కువగా పొందుతుంది. చర్చిస్తున్న సెట్టింగులో, నాయకులు తమ ఆలోచనలను సమానులుగా వివరించవచ్చు. స్థానిక సంఘం ఎదుట నాయకులు నిలిచి మాట్లాడేది వారి ఆధిక్యతను సూచిస్తుంది. "అధికారుల వద్దనుండి క్రిందికి నిర్ణయాలు" అందించబడడం తరచుగా జనులు యిష్టపడరు. పెద్దలు తమతో సమానంగా కూర్చుండి వినడానికి యిష్టం చూపినప్పుడు, వారి నాయకుల మాటలచేత వెంటాడబడడంలో వింతలేదు. (ఆ పరిస్థితిలో వారి నాయకుల మాటకు సంఘం ఎక్కువ గౌరవమిస్తుంది).

## చిన్న గుంపుల్లోని చర్చలు విజయవంతం కావడానికి నాయకులు ఏమి చేయగలరు?

*చర్చయొక్క గమ్యాన్ని నాయకులు నిర్వచింపవలసిన అవసరముంది.* ఏ చర్చకైనా చేరవలసిన ఒక గమ్యం ఉంటుంది. చర్చలో పాల్గొనేవారికి ఆ గమ్యం తెలిసియుండాలి, వారంగీకరించియుండాలి, అందరికి సంబంధించిన ఆ కార్యసాధనకు శ్రేష్ఠమైన మార్గాన్ని ఆ గ్రూపు కలిసి కనుక్కోవాలి.

*నాయకులు మంచి స్వభావాలను పెంచాలి.* చర్చలో మంచి స్వభావం కావాలని కోరి, వారు దాన్ని ప్రోత్సహించాలి. చర్చలో క్రైస్తవ ప్రవర్తన మోడల్ అవసరమై యుంటుంది. చిన్నబుచ్చడం, వ్యంగ్యంగా మాట్లాడడం, వ్యక్తిగత వైషమ్యాలకు అందులో చోటులేదు. మంచి స్వభావం అంటే, గుంపులో ప్రతిఒక్కరు ప్రతిఒక్కరిని గౌరవించుకొనడంతో కూడి ఉంది. మెజారిటీ తాను అంగీకరించినా అంగీకరించకపోయినా తన ఉద్దేశాన్ని వ్యక్తపరచే హక్కు ప్రతివానికి ఉంటుంది.

*పాలుపొందడాన్ని నాయకులు ప్రోత్సహించాలి.* తమ మాటే నెగ్గాలనే విషయాన్ని జాగ్రత్తగా చూచుకొనే దానికంటే, ప్రతివారు చెప్పేదేదో చెప్పగలిగేలా చూడడం వారి బాధ్యతగా ఎంచుకోవాలి. చర్చ తర్కం కాదనే సంగతి వారు గ్రహించాలి. పెద్ద ప్రసంగాలకు తావు ఉండదు; ఒక వ్యక్తియే చర్చను డామినేట్ చేయడం అసభ్యకరమైయుంటుంది.

*సంఘ నాయకులు ఏకాభిప్రాయం కొరకు పాటుపడాలి.* డిష్కషన్ గ్రూప్స్ పాలసీని డిసైడ్ చేసేటప్పుడు, నిర్ణయాలకు ఏకాభిప్రాయం వలననే చేరుకోవాలిగాని, మెజారిటీ ఓటుతో చేరుకోకూడదని వారు గ్రహించాలి. అలాటి గ్రూపులు విజయవంతంగా పని చేయడానికి,

రాజీపడడానికి యిష్టపడడం లేదా అందరికి అంగీకారమైన మధ్యస్థపు స్థితిని అంగీకరించడం కేంద్ర స్థానమైయుండాలని వారు గుర్తించాలి.

*తగిన నైపుణ్యాలను నాయకులు పెంచుకోవాలి.* డిస్కషన్ సెట్టింగులో విజయవంతంగా పాలుపొందడానికి నాయకులకు అవసరమైన నైపుణ్యాలేవి? ఈ క్రింది జాబితాలో కొన్ని విలువైన సలహాలున్నాయి:

1. చర్చ వేడిగా బరువుగా సాగుతూ అభిప్రాయపు అల పొర్లుతూ తమ మీదకి వస్తున్నప్పుడు సహితం క్రైస్తవులుగనే ప్రవర్తిస్తూ కొనసాగే సామర్థ్యం.
2. క్రైస్తవ్యానికి అవసరమైనవేవి – కానివేవి – విశ్వాసం, అభిప్రాయం అనేవాటిని వేరుపరచి మొదటి దాన్ని గట్టిగా చేపట్టి, రెండవదానిపై రాజీకి సమ్మతించగల సామర్థ్యం.
3. ఇతరులను, వారికున్న తలాంతులను, మరియు వారి భావాలను యథార్థంగా అభినందించడం, ఆ అంశం వారికున్న సందేశాన్ని శ్రద్ధగా వినే ఆశ చూపడం.
4. ఆ గ్రూపులో ప్రతిఒక్కరి భావాలను వినాలనే అక్కర కనుపరచడం, మరియు వెనుకంజవేసే లేక సిగ్గుపడే సభ్యులను చర్చలోనికి దించగల సామర్థ్యం.
5. న్యాయ సమ్మతమనే భావన కలిగించడం – ప్రతి ఒక్కరి భావన సమానంగా వినిపించబడే హక్కు కలిగియుండడం ధర్మమే అనే గ్రహింపు.
6. ఒక వ్యక్తి లేక కొద్దిమంది కంటే ఎక్కువ మంది చర్చలో పాల్గొనడంవలన సాధారణంగా మేలైన నిర్ణయాలు చేయబడతాయనే నమ్మిక.
7. చర్చయొక్క ఉద్దేశాన్ని లేక గురిని క్లుప్తంగా, అయితే తేటగా చెప్పగల సామర్థ్యం.
8. చెప్పబడిన దానిని శ్రద్ధగా అలకించి, దాన్ని సంక్షిప్తంచేసి మరో మాటల్లో దాన్ని యితరులకు తేటపరచగల సామర్థ్యం.
9. భయపెట్టని, అధికారం చూపని మార్గంలో, అయినా అంగీకారాన్ని చూరగొనే మార్గంలో కొద్ది మాటల్లోనే ఉద్దేశాలను చెప్పగల సామర్థ్యం.
10. ఇతరులు చెప్పిన ఉద్దేశాల్లో మాత్రమే కాదు – వారి సలహాల్లోను, చేయబడిన ప్రతిపాదనల్లో సమస్యలను మరియు బలహీనతలను చూడగల సామర్థ్యం.
11. ఇంతవరకు చెప్పబడిన దానిని క్లుప్తీకరించుతూ, ఏకాభిప్రాయానికి వచ్చింది దేనిమీద, లేక ఈ సమయంలో అంగీకారం కుదిరింది దేనిమీద, తరువాత చర్చ ఎక్కడికి వెళ్లాలి అనే వాటిని చూపుతూ చర్చను పట్టాలపై నిలిపి గమ్యం వైపు నడిపించగల సామర్థ్యం.
12. చర్చను ముగించగల సామర్థ్యం: చర్చ కొనసాగినప్పుడు "అది ఎంతవరకు వెళ్లిందో గుర్తించి," లేక ఏకాభిప్రాయానికి ఎప్పుడు వచ్చారు, అందులో సాధించిదేమి, అనేవాటిని తృప్తికరంగా ముగింపు మాటల్లో చెప్పగలగడం.

## బహిరంగపు సమాచారాన్ని అందించే నేర్పు

సంఘ నాయకులు ఆలకించడంలో మంచిగా ఉండాలి, చిన్న గుంపుల్లో చర్చించే పాలసీలో మంచిగా ఉండాలి, మరియు స్థానిక సంఘానికి మాటచేతను, వ్రాతచేతను సమాచారాన్ని అందించడంలో మంచిగా ఉండాలి.

### సమాచారమందించే పరిమాణం

*సమాచారం బహిరంగంగా అందించడం తరచుగా జరగాలి.* అందించే సమాచార

పరిమాణం అధికంగా ఉండాలి. సంఘ సభ్యులకు సంగతులను "ఎరుకలో" ఉంచడానికి సంఘ నాయకులు తీర్మానించుకొని దాపరికం లేకుండేలా సమర్పించుకోవాలి. స్థానిక సంఘానికి ఒక విషయం అయిదు సార్లు చెప్పేవరకు సంఘానికి ఆ సంగతి చెప్పినట్టుగా భావించనని ఒక పెద్ద అన్నాడు.

ప్రతి సమాచారం "బహిరంగంగా" అందించనవసరం లేదు. ఉపయోగించగలవి అనేకములు, నాయకుల యొక్క స్వాధీనంలో ఉంటాయి:

1. వ్యక్తిగతంగాగాని, గ్రూపుగాగాని పెద్దలతో మాట్లాడడానికి ఎప్పుడైనా తెరువబడిన ఆహ్వానం.
2. సభ్యుల యొక్క మీటింగును పిలిచి ఏమి ఆలోచింపబడుతుందో తెలియజేయడం, ప్రశ్నలనడగడానికి వారికొక తరుణం యివ్వడం, ఆలోచింప బడుతున్న సంగతుల విషయంలో వారి భావాలను తెలుపనివ్వడం, వారి సలహాలకొరకు అడగడం.
3. బహిరంగ ప్రకటనలు, పెద్దలు తామే చేయడం కోరదగింది.
4. చర్చి బులెటిన్.
5. సభ్యులకు ఉత్తరాలు.
6. కమిటి రిపోర్టు కాపీలు, ఆర్థికపు రిపోర్టులు, సంఘ కార్యక్రమాల కూడిక తీర్మానాలు వగైరాలు.
7. పెద్ద ప్రోగ్రాం వేసినప్పుడు ప్రత్యేక ప్రచురణలు (ఉదా: బిల్డింగు ప్రోగ్రాం) వగైరాలు.
8. సభ్యులతో వ్యక్తిగతమైన సందర్శనలు, పెద్దలు వారిని బాగా ఎదగడానికి మాత్రమేగాక, సభ్యులు ప్రశ్నలు అడిగేలా కూడా అవకాశాలుగా ఉపయోగించుకొనడం.

## అందించే సమాచారం యొక్క గుణం

సాధారణంగా, ఒక విషయాన్ని చెప్పడంలో రెండు మార్గాలున్నాయి – అనుకూలం, ప్రతికూలం అనేవి (ఉదా. "కప్పు సగం ఖాళీగా ఉంది" లేక "కప్పు సగం నిండుగా ఉంది"). సాధ్యమైనంతవరకు, నాయకులు అనుకూలమైన మార్గాన్నే ఎన్నుకోవాలి. "ఒకని గూర్చి నీవు మంచి ఏదీ చెప్పకపోతే, (అతనిగూర్చి) ఏదీచెప్పకు" అని ఒక సామ్యం సలహాయిస్తుంది. సంఘాన్ని గూర్చిన బహిరంగ ప్రకటన విషయంలో అది మంచి పాలసీయే. ప్రతికూలమైన మాటలు పలకడం వలన "గుండె మంటలకు" నడిపించి, ఆత్మ సంబంధమైన పోషణ రాహిత్యంగా మారవచ్చు. క్రింద చూపబడిన చార్టులో, ఒకే పరిస్థితికి అనుకూలమైనదానికి ప్రతికూలమైన దానికి వచ్చిన ప్రత్యుత్తరాలను పోల్చి చూడు.

సంఘ నాయకులు పౌలు వద్దనుండి ఒక పాఠాన్ని నేర్చుకోవచ్చు: తాను వ్రాసిన సంఘాలలో ఉన్న సమస్యలకు పరిష్కారమివ్వకుండ అతడు తప్పిపోలేదు. కాని సంఘాలకు తాను ఉత్తరాలు వ్రాసేటప్పుడు ఏదో ఒక విధమైన అనుకూలము మాటలతోనే ఆరంభించాడు; ఉదా: "మీ నిమిత్తము దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించు..." అంటాడు (రోమా 1:8; 1 కొరింథీ. 1:4; ఫిలిప్పీ. 1:3; కొలస్సీ. 1:3; 1 థెస్స. 1:2; 2 థెస్స. 1:3).

## ముగింపు

విజయవంతమైన నాయకత్వానికి ఉన్న తాళపు చెవులలో ఫలభరితంగా సమాచారాన్ని

అందించడం ఒకటి. అబ్రాహాం లింకన్, ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్, విన్‌స్టన్ చర్చిల్ గొప్ప నాయకులుగా గుర్తు చేసికోబడతారు వారిలో ప్రతి ఒక్కరు నైపుణ్యంగా సమాచారాన్ని అందించగలవారు గనుక ప్రభువైన యేసు గొప్ప నాయకుడు, ఎందుకంటే, పాక్షికంగా, సమాచారాన్ని అందించడంలో ఆయన ప్రదర్శించిన నేర్పును బట్టి "దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడని" ఆయన గుర్తింపబడ్డారు (యోహాను 3:2). తన్ను బంధించడానికి పంపబడిన బంట్రౌతులు తిరిగివచ్చి, "ఆ మనుష్యుడు మాటలాడినట్టు ఎవడును ఎన్నడును మాటలాడలేదు" అని అన్నారు (యోహాను 7:46; RSV).

అదేవిధంగా, సంఘ నాయకులు ఫలభరితంగా సమాచారాన్ని అందించవలసిన వారై యున్నారు. దానికి వారు మంచిగా వినాలి, ఫలవంతమైన డిష్‌కషన్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, అందులో వారు పాలుపొందాలి, మరియు, సభ్యులకు బహిరంగంగా సమాచారాన్ని అందించడం తరచుగాను, అనుకూల వచనాలతో ఉండేలా చూడాలి. సమాచారాన్ని అందించే ఈ నేర్పులకు వారు అటెన్‌షన్ యివ్వకుండ శ్రేష్ఠమైన సంఘ నాయకులై యుంటారుగాని, ఫలభరితమైన నాయకులుగా ఉండలేరు.

మన సమాజంలో అధికారాన్ని చెలాయించేదెవరో కనుగొనడానికి ప్రయత్నించిన ఒకని గూర్చి నేను చదివాను, "చేసేవారా" (అంటే) కనిపెట్టేవారు, ఇంజనీర్లు, మరియు డాక్టర్లా లేక "మాట్లాడేవారా" ఎవరు శక్తివంతులు అని అతడు ఆశ్చర్యపోవడం నాకు గుర్తువస్తుంది. దీర్ఘమైన పరిశోధన తరువాత, "మాట్లాడేవారికే" అధికమైన పలుకుబడి యున్నట్టు అతడు తీర్మానానికి వచ్చాడు. ఒకడు సమాజాన్ని నడిపించాలంటే, సమాచారాన్ని సమర్థవంతంగా అందించగల నేర్పరియై యుండాలి. అలాగే, సంఘాన్ని నడిపించాలంటే, సమాచారాన్ని అందించే చాతుర్యాన్ని పెద్దలు పెంపొందించుకోవాలి. వారి శీలము యొక్క ప్రభావం కాకుండ, సంఘాన్ని నడిపించడానికి యిది వారికి ప్రధానమైన సాధనమై యుంటుంది.

# సంఘ పరిస్థితులను సంబోధించే మార్గాలు

| | ప్రతికూలము | అనుకూలము |
|---|---|---|
| 1. | "మనకు ఒక సమస్య ఉంది." | "మన ఎదుట ఒక సవ్వాలుంది." |
| 2. | "మనబడ్జెట్టు అవసరతలకు మన కానుకలు సగం వరకు మాత్రమే సగటున తేలుతున్నాయి." | "మన బడ్జెట్టుకు చేరడానికి మనం సగంలో ఉన్నాం." |
| 3. | "మన సభ్యులలో ఎక్కువమంది నమ్మకస్థులు కారు." | "మన సభ్యుల్లో ఎక్కువ మంది నమ్మకంగా ఉన్నారు." |
| 4. | "మనం చేయవలసిదంతా చేయడం లేదు." | "మనం ఎదుగుతున్నామని నమ్ముతున్నాం, మనం యింకా ఎదుగుదాం." |
| 5. | "మనకు ఎక్కువ మంది ఉపదేశకులు కావాలి." | "మనకు మంచి బైబిలు ప్రోగ్రాం అన్ని వయస్సుల వారికి మంచి తరగతులున్నాయి, మరియు ప్రతి క్లాసులకు మనం టీచర్ళును కనుగొంటాం." |
| 6. | "పోయిన రాత్రి గృహ దర్శనం కొరకు ఆరుగురు మాత్రమే వచ్చారు." | "ప్రభువు ఏర్పరచుకున్న అపొస్తలుల సంఖ్యలో సగం మంది రాత్రి గృహదర్శనాల్లో గడిపారు." |
| 7. | "మాకు విజిటర్స్ వచ్చియుంటే, మీరు యిక్కడ ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాం." | "మా విజిటర్స్ అందరిని మేము ఆహ్వానిస్తున్నాం లేదా, మీరు మమ్మును విజిట్ చేయడానికి వస్తే, మీరు వచ్చినందుకు మేము ఆనందిస్తున్నాం, తిరిగి మరల మీరు వస్తారని నిరీక్షిస్తున్నాం." |
| 8. | "ఈ రాత్రి మన హాజరు చాలా తక్కువగా ఉంది." | "మీరు యిక్కడ ఉన్నందుకు కృతజ్ఞతలు." |
| 9. | "డబ్బు అడగడానికి మీముందుకు రావడాన్ని నేను ద్వేషిస్తున్నాను." | "ప్రభువునకు మన ప్రేమను కనుపరచడానికి మరొక అద్భుతమైన అవకాశం మనకు ఉంది. మన బాధ్యతకు ఆయన అప్పగించిన దానిని ఆయనకు తిరిగి సమర్పించడం ద్వారా దాన్ని కనుపరచుదాం." |